8న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన ఈనెల ఎనిమిదో తేదీన జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తెలిపారు. జాబ్‌మేళా పోస్టర్‌ను జెడ్‌పి సమావేశ మందిరంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాలో 11 స్థానిక, బహుళజాతి సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. పదో తరగతి నుంచి పిజి వరకు విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 6301045132, 6301275511 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి సాయిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్‌ల ప్రైవేటీకరణ వద్దు

- 50 శాతం వాటాలు ప్రైవేటు వ్యక్తులకు విక్రయం సరికాదు
- 17న చలో విజయవాడ
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు
- కలెక్టరేట్ వద్ద సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సహకార సంఘాల ఉద్యోగులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సహకార రంగంలో అత్యంత కీలకమైన పిఎసిఎస్‌ల్లో 50 శాతం వాటాలను ప్రయివేటు వ్యక్తులు, కంపెనీలకు ఇస్తే ఊరుకునేది లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు హెచ్చరించారు. ప్రాథమిక సహకార పరపతి సంఘాలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన పిఎసిఎస్ ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలపై, ఉద్యోగులపై ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరి సరికాదన్నారు.

రైతుభరోసా కేంద్రాలను పిఎసిఎస్‌ల్లో విలీనం చేసేందుకు తీసుకొచ్చిన జిఒను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.రంగనాథ్ మాట్లాడుతూ జిఒ నంబరు 90 ప్రకారం వేతనాలు, ఇతర బెనిఫిట్లను వెంటనే అమలు చేయాలన్నారు. 2016 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉద్యోగులకు మోనటరీ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీని చట్ట ప్రకారం అమలు చేయాలన్నారు. 2019 ఏప్రిల్ ఒకటో తేదీ నాటి వేతన సవరణను వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర సహకార బ్యాంకు, జిల్లా కేంద్ర బ్యాంకులు కలిసి జిల్లా లెవల్ సపోర్ట్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. జిఒ 36లో ఉదహరించిన డిఎ పద్ధతిని మాత్రమే అనుసరించి ఆప్కాబ్ మార్గదర్శకాల్లో ఇచ్చిన 24.90 శాతాన్ని వెంటనే సవరించాలన్నారు. ధాన్యం సేకరణలో ఇబ్బందులను తొలగించి సకాలంలో బకాయిలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 62 ఏళ్ల ఉద్యోగ విరమణ వయసును పెంచాలని డిమాండ్ చేవారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.మోహనరావు, బి.రామారావు మాట్లాడుతూ సహకార సంఘాల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. 2019 తర్వాత సహకార సంఘాల్లో చేరిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.పాపినాయుడు, వైస్ ప్రెసిడెంట్ పి.ఎన్ దాస్, కార్యదర్శులు ఎ.జగదీష్, జి.జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛాన్సలర్ కె.సి రెడ్డి

త్వరలో అధ్యాపక పోస్టుల భర్తీ

ఆర్‌జియుకెటి ఛాన్సలర్ కె.సి రెడ్డి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

రాష్ట్రవ్యాప్తంగా ట్రిపుల్ ఐటిల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు ఆర్‌జియుకెటి ఛాన్సలర్ కె.సి రెడ్డి వెల్లడించారు. స్థానిక ట్రిపుల్ ఐటిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కోరుతూ కొంతమంది తాత్కాలిక అధ్యాపకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, రెగ్యులర్ అధ్యాపకుల భర్తీ ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. దీంతో విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. రూ.200 కోట్లతో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటిలో ఉన్న జిల్లా విద్యార్థులను త్వరలో ఇక్కడికి తెప్పిస్తామన్నారు. శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో ప్రస్తుతం 3,203 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి ఎటువంటి ఇబ్బందుల్లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

ఆగస్టులో కాన్‌క్లేవ్

రూ.49 కోట్ల వ్యయంతో నాలుగు ట్రిపుల్ ఐటి క్యాంపస్‌ల్లో 16,500 ల్యాప్‌టాప్‌లను గత రెండేళ్లలో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ట్రిపుల్ ఐటి విద్యార్థులకు 80 శాతం ప్లేస్‌మెంట్స్ లభిస్తున్నాయని చెప్పారు. ఇంటర్న్‌షిప్‌ను బలోపేతం చేస్తున్నామన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ట్రిపుల్ ఐటి విద్యార్థులకు ఉన్నతావకాశాలు తదితర అంశాలపై ఆగస్టులో విజయవాడలో కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ట్రిపుల్ ఐటి డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు, ఒఎస్‌డి సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహనకృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ అసిరినాయుడు, పిఆర్‌ఒ ఎం.షణ్ముఖ పాల్గొన్నారు.

భూ సమస్యలపై 'స్పందన'కు అధిక వినతులు

వినతిపత్రం అందజేస్తున్న సింహాచలం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో భూ సమస్యలపై స్పందన కార్యక్రమానికి అధికంగా వినతులు వచ్చాయి. నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ వినతులు స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా పలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతులు వచ్చాయి. భూ సమస్యలపైనే 69 ఫిర్యాదులు వచ్చాయి. తన ఇంటి స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని, సర్వే చేయించి తన భూమి తనకు అప్పగించాలని సోంపేట మండలం బారువ మేజర్ పంచాయతీకి చెందిన రాజ్యలక్ష్మి వినతిపత్రం అందించారు. పొందూరు మండలం రాధాకృష్ణపురంలో తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన 51 సెంట్ల భూమికి సంబంధించిన మ్యుటేషన్ చేయించాలని కోరారు. కళింగపట్నంలో తనకున్న పంట పొలాన్ని సర్వే చేయించి ఇప్పించాలని ప్రభాకరరావు ఫిర్యాదు చేశారు. వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ కోరారు. రెండు థంబ్‌లతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని ఎండియు ఆపరేటర్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రౌతు సూర్యనారాయణ వినతిపత్రం అందజేశారు.

వినతులు రీ ఓపెన్ కాకూడదు

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అందే ఫిర్యాదులను శతశాతం పరిష్కరించి తిరిగి రీఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. స్పందనలో జిల్లా అధికారులతో శాఖల వారీగా సమీక్షించారు. వినతులు అందజేస్తే లబ్ధిదారులు సంతృప్తి చెందేలా వాటిని పరిష్కరించాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, డిఎస్‌ఒ వెంకటరమణ, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య, వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ కార్డులు అందజేత

2023-24 సంవత్సరానికి మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులను జెసి ఎం.నవీన్ అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి విడతలో 302 కార్డులను మంజూరు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి.రమణ, డిపిఆర్‌ఒ బాలమాన్ సింగ్, మీడియా కమిటీ సభ్యులు కె.వేణుగోపాల్, ఎన్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబాటు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

మహిళలతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. మండలంలోని కన్నెవలస పంచాయతీలో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జాడే లేకుండా పోయిందని విమర్శించారు. అక్రమాలను ప్రశ్నించిన వారిని అరెస్టులు చేస్తూ అరాచక పాలన సాగిస్తోందన్నారు. సంక్షేమ పథకాల పేరు చెప్పి ప్రజలపై ధరల బాదుడు బాదుతోందని ధ్వజమెత్తారు.

రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందన్నారు. ఇక్కడ ఊర్లో వారికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఊడికలపాడు సమీపాన కొండ వద్ద జగనన్న కాలనీ కింద ఇళ్లు ఇచ్చారని చెప్పారు. డబ్బు పంచడమే అభివృద్ధి కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ ప్రభుత్వం కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపిపిలు టి.రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, సర్పంచ్ రావాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వారానికి రూ.వంద ఇవ్వాలి

ఫీల్డ్ అసిస్టెంట్‌పై 'ఉపాధి' కూలీల ఫిర్యాదు

కోటబొమ్మాళి : ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఒక్కో కూలీ వారానికి రూ.వంద ఇస్తేనే గరిష్ట కూలి వచ్చేలా చేస్తున్నాడని, లేకుంటే తక్కువ మొత్తంలో డబ్బులు వస్తున్నాయని మండలంలోని కొత్తపల్లికి చెందిన పలువురు ఉపాధి హామీ కూలీలు ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, తహశీల్దార్ జె.ఈశ్వరమ్మకు ఫిర్యాదు చేశారు. ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు ఆధ్వర్యాన గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వారానికి ప్రతి కూలీ రూ.వంద ఇస్తే పై అధికారులకు ఇచ్చి ఆ వారానికి రూ.1600 పడేలా చేస్తానని ఫీల్డ్ అసిస్టెంట్ వసూలు చేస్తున్నాడని కొత్తపల్లి మాజీ సర్పంచ్ శిమ్మ సింహాచలం, కూలీలు మహాలక్ష్మి, బి.మీనాక్షి, ఎం.కాంతమ్మ తదితరులు వారి దృష్టికి తీసుకొచ్చారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేరున మస్టరు వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. బిసిలకు మాత్రమే పని కల్పించి, ఎస్‌సిలకు కల్పించడం లేదని చెప్పారు. అనంతరం టెక్కలి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి లబ్ధిదారులకు పలు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎం.లోకనాథం, సర్పంచ్ బొమ్మాళి హిందు, ఎంపిటిసి పి.లక్ష్మీరాము, ఎస్.హేమసుందరరాజు, జి.నాగభూషణరావు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాల పేరుతో వేధింపులు తగవు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

దేశవ్యాప్తంగా నగరాలు విస్తరిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం పోస్టుమెన్ పోస్టులను తగ్గించి ఐపిపిబి, బిజినెస్ లక్ష్యాల పేరుతో వేధించడం తగదని అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు చంద్రమోహన్ అన్నారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమెన్ అండ్ ఎంటిఎస్ కేంద్ర సంఘం పిలుపుమేరకు నగరంలోని పోస్టల్ ప్రధాన కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. పోస్టుమెన్ల వర్క్ లోడ్‌ను గుర్తించి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ అండ్ ఎంటిఎస్ శ్రీకాకుళం డివిజన్ కార్యదర్శి ఎల్.బాబూరావు మాట్లాడుతూ బ్రింగ్ యువర్ ఓన్ డివైస్ పేరుతో సొంత మొబైల్ ఫోన్లను ఉత్తరాల బట్వాడా డేటాను అప్‌లోడ్ చేయడానికి ఉపయోగించాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గ్రూప్-సి సంఘ సహాయ కార్యదర్శి ఎర్రంనాయుడు, మూర్తినాయుడు, పెన్షనర్ల సంఘం కార్యదర్శి చంద్రశేఖర్, నందికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి కల్పనే ధ్యేయం

పొందూరు : ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పొందూరు మండలం లైదాం, కొల్లిపేటలో సుమారు రూ.82 లక్షల అంచనాలతో జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా మంచినీటి కుళాయిలకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. తాగునీటి అవసరాన్ని గుర్తించి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి కుళాయి ఇస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని చెప్పారు. ఇంటింటికీ మంచినీటి కుళాయి పనులు ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు లోలుగు కాంతారావు, సర్పంచ్ గొర్లె అనంత రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు కె.రమణమూర్తి, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కిడ్నాప్ కలకలం

బాలికను కారులో ఎత్తుకెళ్లిన అగంతకులు

శ్రీకాకుళం ప్రతినిధి : ఎచ్చెర్ల మండలం కుశాలపురం బైపాస్ జంక్షన్ సమీపంలో సోమవారం కిడ్నాప్ కలకలం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే మండలం ఫరీదుపేట బిసి కాలనీకి చెందిన దుర్గాభవాని శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సైకిల్‌పై కళాశాలకు వెళ్తున్న క్రమంలో కారులో వచ్చిన కొందరు వ్యక్తులు అమ్మాయిని అందులో ఎక్కించుకుని వెళ్లిపోయారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి రంగంలోకి దిగారు. దుర్గాభవానికి తొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలో పొందూరు మండలం సింగూరుకు చెందిన సొంత మేనమామకే ఇచ్చి వివాహం చేశారు. పెళ్లి ఇష్టం లేకపోవడంతో ఇంటి వద్దనే ఉండి చదువుకుంటోంది. తనతో కాపురానికి రావాలంటూ పలుమార్లు భర్త కోరినా ఆమె అంగీకరించలేదు. భర్తే కిడ్నాప్ చేసి ఉండవచ్చనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు అల్లూరి జయంతి

శ్రీకాకుళం : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని కలెక్టరేట్‌లో మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
H.M.O.P. 9/2022

Between:-
Bendi Bhaskara Rao. -- Petitioner.
And:-
Bendi Suvarna Laxmi. -- Respondent.

To,
Respondent :-
Bendi Suvarna Laxmi, W/o Bhaskar, aged about 35 years, Hindu, Household duties, D/o Gollapalli Srinivasa Rao, Gonepadu Village & Post, Sarubujjili Mandal, Srikakulam District.

NOTICE

Please take notice that the above **H.M.O.P 9/2022** the matter is posted to **12.07.2023 at 10.30 A.M.** for your notice to appear before the hon'ble court either In person or through an advocate for filing your counter if any falling which the matter will be heard in your absence.

// By the Court order //

SANAPALA HARI
Advocate for Petitioner,
Srikakulam.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు శ్రీకాకుళం.
I.A 541/2022 in 0.S 243/2017

Between
హనుమంతు కిరణ్‌కుమార్ --పిటీషనర్ (1వప్రతివాది)
And.
రాగోలు దుర్గమ్మ, వగైరాలు --రెస్పాండెంట్స్ వాది 2to6 ప్రతివాదులు
To,
1 రాగోలు హిమబిందు,
D/o లేటు నాగయ్య R/S SCకోలని, సింగుపురం గ్రామం, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం జిల్లా.

పైనెంబరులో పిటీషనర్ దావాలో exparty Order రద్దు చేయమనిపైకోర్టులో పై నెంబరుతో పిటిషన్ దాఖలు చేయగా అందుకై మీకు నోటీసు నిమిత్తము **19-07-2023 తేదీకి వాయిదా ఉన్నది.** గాన మీకు ఇందుమూలంగా తెలియచేయునది ఏమనగా పై తేదీన పైకోర్టులో ఉదయం 10.30ని॥ లకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షపణలు తెలియపర్చుకొనవలెను. లేనియెడల మీపరోక్షముగా పైపిటీషన్ తీర్మానం చేయుట మగునని ఇందు మూలంగా తెలియు జేయుచున్నాము. **// By the Court order //**

SISTU. RAMESH.
Advocate, Plot No.103, Sri Apartment,
Sanaveedhi, Srikakulam,
Cell: 9391391212, 8121612012

IN THE HONOURABLE COURT OF THE 4th ADDITIONAL DISTRICT JUDGE (FAMILY COURT) AT SRIKAKULAM
O.S.14/2017

Between:
Andhavarau Venkata Lakshmana Rao --Plaintiff
And:
Valasa Vemana Reddy @
Vemana Prasada Reddy and Others --Defendants
To.
D-24. Jalumuru Sandeep, S/o.Vijaya bhaskara Rao, Hindu, Aged 39 Yrs, Business, Residing at Raja Bazar, Main road, Amadalavalasa Town & Municipality, Srikakuam District.
D-25. Varanasi Sai Swapana, W/o. Venugopaa Swamy, Hindu, Aged 39 Yrs, House hold Duties, Residing at Door No. 32-101, Bazar Center, main Road, Bobbili R.S., Bobbili Mandalam, Vizianagaram District.
D-26. Varanasi Venugopala Swamy, S/o.Ramam, Hindu, Aged 50 Yrs, Business, R/o.D.No.32-101, Bazar Center, Main Road, Bobbili R.s., Bobbili Mandal, Vizianarayana District.
D-27. Voona Deepika, W/o Ladi Naveen,D/o Voona Murali, Hindu, Aged 33 Yrs, Business, R/o.D.No.11-3-20, Chinna Baratam Street, Srikakulam towen & District.

నోటీసు

పై నెంబరు దావాలో మీకు నోటీసులు సర్వీస్‌గానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటిసు నిమిత్తం **తేది06-07-2023న వాయిదా యున్నది.** గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని కోర్టుకు పై **తేదీన ఉదయం 10.30** పగలు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించమగునని యిందు మూలంగా తెలియచేయడమైనది.

(As per court order)

యెరుకోల మురళీమోహనరావు
వాది తరుపు న్యాయవాది,
శ్రీకాకుళం.
సెల్: 9440105598

INSOLVENCY NOTICE SEC 12 (2) (RULE XXI) IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.P No. 9/2023.

Between: **Andhavarapu Siva Sankara Rao** --Petitioner/Debtor/Creditor
And: **Talasu Tirumala Rao and 33 others** --Respondents/Creditors/Debtors

To,
R-1: Talasu Tirumala Rao, S/o late Gupteswara Rao, Hindu, aged 40 years, Agriculture, R/o Door No. 0-1, Pedda Street, Dimmidijola village, Bhamini Mandalam, Parvathipuram Manyam District, Cell No. 8985513839.
R-2: Peddina Niranjana Rao, S/o Dharma Raju, Hindu, aged 41 years, business, R/o Door No. 1-1, HUDCO Colony, Dimmidijola village, Bhamini Mandalam, Parvathipuram Manyam District, Cell No. 9440287650
R-3: Valurothu Someswara Rao, S/o late Viswanadham, Hindu, aged 45 years, Agriculture, R/o Door No. 2-25, Naidu Veedhi, Dimmidijola village, Bhamini Mandalam, Parvathipuram Manyam District, Cell No. 9492421437.
R-4: Valurothu Madhusudhana Rao, S/o Narayana Rao, Hindu, aged 43 years, Agriculture, R/o Door No 1-2/A, Naidu Street, Dimmidijola village, Bhamini Mandalam, Parvathipuram Manyam District, Cell No. 6302730173.
R-5: Vuyaka Raju, S/o Krishna Rao, Hindu, aged 38 years, Pvt Employee, R/o Attikotturu Colony, Talada Panchayat, Ghanasara post, Bhamini Mandalam, Parvathipuram Manyam District, Cell No:9492627113.
R-6: Lothugedda Ramachandra Naidu, S/o late Simhadri Naidu, Hindu, aged 63 years, Agriculture, R/o Door No. 1-30, Main Street, Guna Bhadra Village, Kotturu Mandalam, Srikakulam District, Cell No: 9493290294
R-7: Andhavarapu Venkata Ramana Murthy Gupta, S/o Prasada Rao, Hindu, aged 45 years, Pedda Veedhi, Dimmidijola village, Bhamini Mandalam, Parvathipuram Manyam District, Cell No. 9490399933
R-8: Battili Hari Krishna, S/o Nandesu, Hindu, aged 30 years, business, R/o Door No. 4-80, SC Veedhi, Maharthapuram village, Kotturu Mandalam, Srikakulam District, Cell No: 9493630271.
R-9: Gorusetti Sesha Giri, S/o Narendra, Hindu, aged 40 years, Business, R/o Door No. 1- 83, Komati Street, Dimmidijola village, Bhamini Mandalam, Parvathipuram Manyam District, Cell No. 9949934500
R-10:Talasu Murali Krishna, S/o late Srinivasa Rao, Hindu, aged 50 years, Business, R/o Door No. 1-96, Komati Street, Dimmidijola village, Bhamini Mandalam, Parvathipuram Manyam District, Cell No. 9491935234
R-11: Potnuru Srinivasa Rao, S/o not known, Hindu, aged 55 years, working in Vizag Steel Plant as DGM, R/o Plot No, 104, Star Residency, Gallavanipalem, Aganampudi, Visakhapatnam, Cell No: 9866146944.
R-12: Devarasetty Nageswara Rao, S/o late Laxmana Rao, Hindu, aged 59 years, working in Vizag Steel plant, R/o Plot No. 403, Star Residency, Gallavanipalem, Aganampudi, Visakhapatnam, Cell No: 9989010009.
R-13: Adduru Krishna Rao, S/o late Appa Rao, Hindu, aged 50 years, business, R/o Adduru Street, Cheepurupalli, Vizianagaram District, Cell No: 9490312112
R-14: Devarasetty Mohini, W/o late Parvateeswara Rao, Hindu, aged 40 years, Household duties, R/o Qtr No. 325/A, Sector-8, Ukkunagaram, Steel Plant, Visakhapatnam,
Andhra Pradesh, Cell NO; 8074394596.
R-15: Kotyada Swamy, S/o Appa Rao, Hindu, aged 45 years, Pvt Employee, R/o Qtr No. 404/D, Sector-10, Ukkunagaram, Visakhapatnam, Ap-530032, Cell No; 9849701562.
R-16: Choppa Appala Naidu, S/o Not Known, Hindu, aged 45 years, working in Ukku Club, R/O Qtr NO 432/D, Sector-11, Ukkunagaram, Visakhapatnam, AP-530032, Cell No:8309890896, 9866516777.
R-17: Yesavarapu Kanaka Rao, S/o late Sominaidu, Hindu, aged 55 years, Finance Business, R/o Door No. 22-5-37., Chintala Gorlevanipalem village, Paravada Mandalam, Anakapalli District, AP- Cell No:9177985999.
R-18: Kottala Nageswara Rao, S/o late Bangarayya, Hindu, aged 50 years, Pvt Employee, R/o Door No. 5-12-145, Desapatrunipalem, Paravada Mandalam, Anakapalli District, Cell No: 9849333141
R-19: Ravi Sanyasi Rao, late Adinarayana, Hindu, aged 45 years, Finance Business, R/o Door No. 2-50, Desapatrunipalem, Paravada Mandalam, Anakapalli District, Cell No: 9849931107.
R-20: Jami Srinivasa Rao, S/o Hari Lakshmana Rao, Hindu, aged 55 years, C/o Spandana fancy, Sector-5 Shopping Complex, Ukkunagaram, Steel Plant, Visakhapatnam, Cell No: 9885144106
R-21: Palleti Appalaraju, S/o Korlayya, Hindu, aged 45 years, C/o Gowri Shanmukha fancy Store, Desapatrunipalem, Paravada Mandalam, Anakapalli District, Cell No: 9490265042.
R-22: Nukala Mani Bhushana Rao, S/o Srinivasa Rao, Hindu, aged 38 years, Taxi Service, Qtr No. 317-B, Sector-8, Ukku Nagaram, Steel Plant, Visakhapatnam, Cell NO: 9290008998
R-23: Steel City Pharmaceuticals (P) Ltd, Door No. 13-8-4/1, 1st Floor, Bala Cheruvu Road, Gajuwaka, Visakhapatnam--26, rep by its Managing Director Mr. Naidu Garu, Cell No: 9391190242, 9391104590
R-24: Sree Subrahmanya Agencies, Door No.7-12-15/1, Nagavamsam Street, Anaka palli Town, Anakapalli District, rep by its Proprietor Prakash, Cell No: 9052119198
R-25: Sri Subrahmanya Pharmaceuticals, Door No: 11-4-46, Jampavari Street, Anakapalli Town, Anakapalli District, rep by its proprietor Gupta, Cell NO: 9885469633
R-26: Shaan Pharmaceuticals, Door No: 31-31-7/1, Sai Baba Street, Opp Rasanjani Arcade, Dabagardens, Visakhapatnam, rep by authorized person Venkateswara Rao, Cell No:9553334648.
R-27: Sri Sai Venkata Parameswari Medical Agencies, Door No. 12-5-14/1, 1st Floor, Bhanuvari Street, Anakapalli town, Anakapalli District, rep by its proprietor Parameswara Rao, 9440160939
R-28: Sri Sai Suman Pharmaceuticals, Door No. 31-7-88, Beside Sri Kashyap Vidya Niketan, Assam Gardens, Dabagardens, Visakhapatnam, rep by its proprietor Suman Cell No: 9885750117.
R-29: Hari Medical Agencies, Miryala Colony, Wood Peta, Anakapalli, rep by its proprietor Hari Babu Garu. Cell No: 9963161956.
R-30: Jain Pharma Distributors, Door No. 10-12-10/1, CMR road, Jail Road Junction, Visakhapatnam, by its proprietor
R-31: Sai Krishna Agencies, Door No. 30-12-3/S, 1st Floor, Ranga Street, Dabagardens, Near Nellore Mess, Dabagardens, Visakhapatnam rep by its managing partner Nani Garu, Cell No: 9290464593.
R-32: SN Medical Agencies, Door No: 13-20-26/B, Ground floor, Venkata raju nagar, Near yerukamamba temple, Dondaparthy, Visakhapatnam, Rep by its Proprietor Naveen,Cell No: 8008006695
R-33: Kameswari Agencies, Behind Sampath Vinayaka Temple, CBM Compound, Visakhapatnam, Rep by its Proprietor Kameswara Kumar. Cell No. 9290643063.

పై నెంబర్ petition ను, petitioner తనను insolvent person గా డిక్లేర్ చెయ్యమని దాఖలు చేసి ఉన్నారు. సదరు petition లో మీరు ప్రతి వాదులు ఐ ఉన్నారు. కావున పై పిటిషన్ లో మీకు ఎట్టి ఆక్షేపణలు ఉన్న యడల పై కోర్టు వారి ఎదుట **తేదీ 27/07/2023** న స్వయముగా కాని, మీ వకీలు గారి ద్వారా గాని తెలియ పరుచుకోవలెను. లేని యడల petitioner పరమున ఆర్డర్ జారీ కాబడునని ఇందు మూల ముగా తెలియచెయ్యడమైనది.

యం.ఎస్. వినయ్ భూషణ రావు
అడ్వకేట్,
న్యూ కాలనీ, శ్రీకాకుళం,
సెల్ నెంబర్: 9440112861.

విగ్రహావిష్కరణలో పాల్గొన్న స్పీకర్ సీతారాం

రాజగోపాలరావు సేవలు శ్లాఘనీయం
శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా అభివృద్ధిలో కీర్తిశేషులు, మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు అందించిన సేవలు శ్లాఘనీయమని, ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. నగరంలోని కుశాలపురం కూడలిలో ఏర్పాటు రాజగోపాలరావు విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలమదిలో సుస్థిరస్థానం సంపాదించుకున్న వ్యక్తి బిఆర్ అని కొనియాడారు. 1952 నుంచి 1984 వరకు ఆరుసార్లు శ్రీకాకుళం ఎంపీగా ఎన్నికైనప్పటికీ మచ్చలేని వ్యక్తిగా జనం గుండెల్లో నిలిచారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, కళింగ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మురళీధర్

మూఢ నమ్మకాలను విడనాడాలి

శ్రీకాకుళం: అభివృద్ధికి ఆటంకంగా ఉన్న మూఢ నమ్మకాలను విడనాడాలని జన విజ్ఞాన వేదిక (జెవివి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి మురళీధర్ పిలుపునిచ్చారు. మండలంలోని రాగోలు, పాత్రునివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు పొందించుకోవాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్-15 ప్రకారం ప్రతి పౌరుడూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం మూఢ నమ్మకాల నిరోధక చట్టం తీసుకురావాలని కోరారు. జెవివి ఇజిల్లా ఉపాధ్యక్షులు పాలకొండ కూర్మారావు, ఐ.జగన్మోహనరావులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ స్పృహ విద్యార్థుల్లో కలిగించి పర్యావరణ హిత సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మంజరి, ఐ.డి.వి.ప్రసాద్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి పిసిని వసంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్తా చాటిన హర్షవర్ధన్

హర్షవర్ధన్

శ్రీకాకుళం అర్బన్ : అండర్-13 బ్యాడ్మింటన్‌లో నగరానికి చెందిన క్రీడాకారుడు బి.ఎల్.హర్షవర్ధన్ సత్తా చాటారు. గత వారంలో బీహార్ రాష్ట్రం గయాలో జరిగిన యోనిక్స్ సన్ రైజ్ ఆలిండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బాల్ బ్యాట్మెంటిన్‌లో మూడో ర్యాంకిగ్ సాధించాడు. టోర్నమెంట్-2023 క్రీడలో సెమీ ఫైనల్స్ వరకు వెళ్లిన హర్షవర్ధన్‌కు ఈ ర్యాంకింగ్ దక్కింది. ఈ ఘనత సాధించిన మొట్టమొదటి జిల్లా వాసి రావడం విశేషం. ఈ సందర్భంగా విక్రాంత్ బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్ కె.విక్రాంత్‌కు వర్షవర్ధన్ తల్లిదండ్రులకు, అకాడమీ కోచ్ వినయ్‌లకు బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ అభినందనలు తెలిపింది. బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ చైర్మన్ నటుకుల మోహన్, కో-చైర్మన్ తర్లాడ అప్పలనాయుడు, గౌరవ అధ్యక్షులు అనుమంచిపల్లి వేణుగోపాలరావు అభినందనలు తెలిపారు.

ప్రజలకు మేలు చేసేలా 'జగనన్న సురక్ష'

జి.సిగడాం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ప్రజాశక్తి- జి.సిగడాం

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకొచ్చారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఆనందపురం, దవళపేట, వాంద్రంగి గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు చిత్తిరి మంజు, సాకేటి నాగరాజు, వడిశ మహేష్ అధ్యక్షతన సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ పరిధిలో 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందించే వెసులుబాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయం ముందు ప్రజలు క్యూ కట్టడం చాలాసార్లు చూసి ఉంటారని, కానీ, ప్రజల ఇంటి ముందు అధికారులు క్యూ కట్టడం ఎప్పుడైనా చూశారా? అని అన్నారు. అర్హులకు సంక్షేమం అందితీరాల్సిందేని పట్టుబట్టే ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, ఎంపిడిఒ కె.నిశ్చెల, తహశీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ బగాది భాగ్యలక్ష్మి, ఎపిఒ చోళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలాకి: మండలంలోని డి.ఎల్.పురం పంచాయతీలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, తహశీల్దార్ కె.శ్రీరాములు, ఎంపిడిఒ ఉషశ్రీ పాల్గొన్నారు.

నందిగాం: జగనన్న సురక్ష పథకంతో సమస్యలు లేని ఆదర్శ గ్రామాలను తయారు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలోని శివరాంపురంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్షలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా 186 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, సర్పంచ్ సబ్బి జానకిరామ్, ఎంపిడిఒ శివప్రసాద్, తహశీల్దార్ వై.పద్మావతి వైస్ ఎంపిపి ప్రతినిధి ఆర్.కూర్మారావు పాల్గొన్నారు.

నందిగాం : ధ్రువపత్రాలను అందజేస్తున్న తిలక్

పలాస : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకే ప్రభుత్వం జనగన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఎంపిపి ఉంగ ప్రవీణ అన్నారు. మండలంలోని టెక్కలిపట్నం సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 330 వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

పూండి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల పాట్లు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

రైలు ఎక్కేందుకు అవస్థలు పడుతున్న ప్రయాణికులు

మండలంలోని పూండి రైల్వేస్టేషన్‌లో నిత్యం ప్రయాణికులకు పాట్లు తప్పడంలేదు. సోమవారమూ ఇదే పరిస్థితి ప్రయాణికులకు ఎదురైంది. గుణుపర్-పూరి రైలు ఉదయం ఎనిమిది గంటలకు పూండి రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఎప్పుడూ వచ్చే సాధారణ ప్లాట్‌ఫారంపైకి కాకుండా మధ్య ట్రాక్ పైకి వచ్చింది. దీంతో కిందకు దిగేందుకు ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. మహిళలు చిన్నపిల్లలతో ప్లాట్‌ఫామ్ దిగడానికి, ఎక్కడానికి అవస్థలు పడ్డారు. రైలు దిగిన ప్రయాణికులు లగేజ్‌తో పట్టాలపై నడుచుకొని ఎత్తయిన ప్లాట్‌ఫారం ఎక్కడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు రైలు సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేయాలని, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సాధారణ భోగీల సంఖ్య పెంచాలని స్థానికులు కేంద్ర ప్రభుత్వానికి కోరుతున్నారు.

ఎస్‌పి స్పందనకు 57 వినతులు

ఫిర్యాదుదారునితో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం

స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదునూ సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్‌పి జి.ఆర్.రాధిక సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 57 వినతులు వచ్చారు. ఫిర్యాదిదారులు తమ తమ అభ్యర్థనలను రాతపూర్వకంగా విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అర్జీలను, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం టెలిఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వివరాలు తెలియజేశారు. ఫిర్యాదిదారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఎప్పటికప్పుడు కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. మోస పూరితమైనవి ఐదు, కుటుంబ తగాదాలు 8, పాత ఫిర్యాదులు 5, ఆస్తి తగాదాలు 17, ఇతరులు 22 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు టి.పి.విఠలేశ్వర్, జె.తిప్పేస్వామి పాల్గొన్నారు.

సర్పంచ్‌ల అరెస్టు సరికాదు

రణస్థలం: పంచాయతీల అభివృద్ధికి రావాల్సిన నిధులు అడిగేందుకు వెళ్తే సర్పంచ్‌లను అరెస్టు చేయడం సరికాదని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజినాయుడు ఒక ప్రకటనలో ఖండించారు. ఇటీవల తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసేందుకు సర్పంచ్‌లు కార్యాలయానికి వెళ్తే అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ చర్యను ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఖండిస్తుందని అన్నారు. సర్పంచ్‌లకు రావాల్సిన నిధుల జమ చేసే వరకూ రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఉద్యమం ఢిల్లీ వరకూ తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. సర్పంచ్‌ల హక్కులు, విధులు, అధికారాలు సాధించే వరకూ పోరాటం చేస్తామని అన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

టెక్కలి : క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, పలాస-కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు అన్నారు. కనకదుర్గా బాల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి టోర్నమెంట్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం సహకారంతో శాప్ ద్వారా రూ.5 వేలు మంజూరయ్యాయని తెలిపారు. పురుషుల విభాగంలో టెక్కలి మొదటి స్థానం కైవసం చేసుకుంది. తృతీయ స్థానం ఎచ్చెర్ల, తృతీయ స్థానం రాజాం, నాలుగో స్థానం పలాస కైవసం చేసుకున్నాయి. మహిళల విభాగంలో పలాస ఎచ్చెర్ల, రాణివాడ జట్లు విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో కార్యదర్శి మురళి, వర్మరాజు పాల్గొన్నారు.

విజేతలతో పూర్ణచంద్రరావు

బోల్తా పడిన వ్యాన్

స్కూల్ వ్యాన్ బోల్తా

ప్రజాశక్తి- పలాస

మండలంలోని కిష్టుపురం సమీపంలో ఓ ప్రయివేట్ స్కూల్ పిల్లలతో వెళ్తున్న టాటా మ్యాజిక్ వ్యాన్ అదుపు తప్పి సోమవారం ఉదయం బోల్తా పడింది. వివరాల్లోకి వెళ్తే... మెళియాపుట్టి మండలం కరజాడ నుంచి సమీప ప్రాంతాలోని స్కూల్ వ్యాన్ పిల్లలను తీసుకెళ్తుంది. కిష్టుపురం వద్దకు వచ్చేసరికి ముందు టైర్ వద్ద కట్ లెట్ ప్లేట్స్ ఒక్కసారిగా ఊడిపోవడంతో వ్యాన్ బోల్తా పడింది. అందులో ఉన్న 12 మంది విద్యార్థులు ఉన్నారు. బ్రాహ్మణతర్లకు చెందిన ఒకటో తరగతి చదువుతున్న లక్కీకు తలపై గాయమైంది. మిగిలిన విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకొని తమ పిల్లలకు ఏమి జరిగిందోనని ఆందోళన చెందారు. ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

వ్యక్తికి గాయాలు

బూర్జ : మండలంలో ఉప్పెనవలస మలుపు వద్ద సోమవారం జరిగిన ప్రమాదంలో అన్నెపు ప్రవీణ్‌కుమార్ గాయపడ్డాడు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం వాసుదేవుపట్నానికి చెందిన ప్రవీణ్‌కుమార్ ద్విచక్ర వాహనంపై శ్రీకాకుళం వస్తున్నాడు. మలుపు వద్ద కారు ఢీకొనడంతో కాలుకి బలమైన గాయమైంది. వెంటనే స్థానికులు 108లో రాగోలు జెమ్స్‌కు తరలించారు. ఎస్ఐ అశోక్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరామర్శిస్తున్న ధనలక్ష్మి

రాజకీయ కక్షసాధింపే

పలాస : మండలంలోని చిన్నబడాం కల్వర్టు తొలగింపు ముమ్మాటికే రాజకీయ కక్ష సాధింపేనని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి అన్నారు. చిన్నబడాంలో నివాసం ఉంటున్న టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు ఇంటికి వెళ్లి సోమవారం వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూల్చలడంలో వైసిపి ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తుందే తప్ప... అభివృద్ధిలో కనిపించడం లేదని విమర్శించారు. ఆమెతో పాటు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు ఉన్నారు.

ఈసెట్‌లో శ్రీరామ్‌కు నాలుగో ర్యాంకు

శ్రీరామ్

ప్రజాశక్తి- సోంపేట

ఎపిఈసెట్‌లో మండలంలోని బట్టిగట్లూరుకు చెందిన బట్టి శ్రీరామ్ నాలుగో ర్యాంకు సాధించాడు. 200 మార్కులకు గానూ 109 మార్కులు సాధించాడు. ఆరు నుంచి పదో తరగతి వరకు సోంపేటలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో చదివాడు. ప్రస్తుతం విజయవాడలో డిప్లమో కోర్సు చేస్తున్నాడు. శ్రీరామ్ తండ్రి రేఖారావు, చేపల వేట సాగిస్తుండగా, తల్లి చంద్రావతి చేపలను పరిసర గ్రామాల్లో విక్రయిస్తుంటుంది. భవిష్యత్‌లో ఉపాధ్యాయుడు కావాలన్నదే తన లక్ష్యమని శ్రీరామ్ తెలిపాడు.

రేషన్ డిపోపై విజిలెన్స్ దాడులు

కొత్తూరు : మండలంలోని పారాపురంలోని రేషన్ డిపోపై విజిలెన్స్ ఎస్ఐ రామారావు ఆధ్వర్యాన సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 54 కింటాళ్ల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అలాగే 500 గ్రాములు సుగర్ ప్యాకెట్లు 193 తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. రేషన్ డీలర్ వై.త్రినాథ్‌పై శాఖాపరమైన చర్యలుకు జెసికి నివేదిక అందజేస్తామని తెలిపారు. దాడుల్లో డిటి ఆర్.రవి, విఆర్ఒ నారాయణరావు ఉన్నారు.

70 మందికి వైద్య పరీక్షలు

బూర్జ : మండలంలోని అల్లెనలో 70 మంది రోగులకు బూర్జ పిహెచ్‌సి వైద్యాధికారి ఐ.పావని 104 సేవల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బిపి వ్యాధి ఉన్నవారిని మందులు పంపిణీ చేశారు. 20 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమలో హెచ్‌పిఒ పి.రాదిక, ఎఎన్ఎం మాలతి, హెల్త్ అసిస్టెంట్ వై.ముఖలింగం, డేటాఎంట్రీ ఆపరేటర్ కె.వెంకటరమణ, పైలెట్ వై.అసిరినాయుడు, ఆశా వర్కర్లు సుందరమ్మ, పద్మ పాల్గొన్నారు.

సమస్యలపై రాజీ లేని పోరాటం

పొందూరు: రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలపై ఎపిటిఎఫ్ నిరంతరం రాజీలేని పోరాటం చేస్తుందని మండల ఎపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రమణరావు, డి.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.విజయకుమార్‌లు అన్నారు. మండల కేంద్రంలో ఎపిటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్, పిఆర్‌సి ఎరియర్స్‌తో పాటు పలు సమస్యలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు చేస్తుందన్నారు. సమావేశంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

అప్పలనాయుడు పరామర్శ

లావేరు : మండలంలోని మురపాకకు చెందిన వాండన లక్షుంనాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి నాయకులు లుకలాపు అప్పలనాయుడు సోమవారం లక్షుంనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఎంపిటిసి తేనెల సురేష్, మీసాల జగన్, మాజీ సర్పంచ్ గొర్లె రామినాయుడు, వి.రామినాయుడు, గొర్లె సురీడు, తేనెల చిన్నారావు ఉన్నారు.

పరామర్శిస్తున్న అప్పలనాయుడు

విద్యుత్‌శాఖ కార్యాలయంలో రగడ

ఆమదాలవలస : పట్టణంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఇద్దరు మహిళా ఉద్యోగులు దుర్భాషలాడుకుంటూ గొడవకు దిగడంతో ఒక్కసారి ఉద్యోగులు అవాక్కయ్యారు. వివరాల్లోకి వెళ్తే... స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సంతోషిమాత, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చైతన్య లక్ష్మీల మధ్య కొంత కాలంగా వివాదం నడుస్తుందని ఉద్యోగులు చెబుతున్నారు. సంతోషిమాత విధులకు హాజరైన నుంచి ఫోన్ పట్టుకుని ఫీసు చుట్టూ తిరుగుతూ విధులను నిర్వహించకుండా కాలక్షేపం చేస్తున్నట్లు భోగట్టా. విధానాన్ని మార్చుకోవాలని సీనియర్ అసిస్టెంట్ చైతన్య లక్ష్మి పలుమార్లు హెచ్చరించారు. అయినా ఆమె విధానంలో మార్పు రాకపోగా సీనియర్ అసిస్టెంట్‌తో తరచుగా గొడవలు పడేదని చెబుతున్నారు. సోమవారం భోజన విరామ సమయంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్ఐ వై.కృష్ణకు ఫోన్‌లో సంతోషిమాత తన తల్లితో కలిసి విద్యుత్‌శాఖ కార్యాలయంలో తనపై దాడి చేయడానికి ప్రయత్నిన్నారని ఫిర్యాదు చేశారు. వెంటనే ఎస్ఐ పోలీస్ కానిస్టేబుల్‌ను విచారణకు పంపించారు. వెంటనే ఉన్నతాధికారులు కలుగజేసుకొని ఇద్దరికీ సర్ది చెబుతామని, ఎటువంటి కేసు నమోదు చేయవద్దని ఎస్ఐను కోరారు. దీంతో గొడవ సద్దుమణిగింది.

రైల్వే అండర్ పాస్ నిర్మించాలి

వినతిపత్రం అందజేస్తున్న రాజు

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం నుంచి కొలిగాంకు వెళ్లే రోడ్డులో రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరిరాజు కోరారు. ఈ మేరకు ఒడిశా రాష్ట్రం ఖుర్దా రైల్వే డివిజనల్ మేనేజర్ రింకేష్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో అండర్ పాస్ వే నిర్మాణానికి జనసేన ఆందోళన చేశామని, ఆ సమయంలో రైల్వే అధికారులు డిఆర్ఎంతో మాట్లాడి అనుమతి ఇప్పిస్తామని హామీనిచ్చారని అన్నారు. అండర్ పాస్ వే నిర్మాణానికి మేనేజర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇంజినీరింగ్ అధికారులను పంపించి అక్కడ అండర్ పాస్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని అన్నారని తెలిపారు. వినిపతిత్రం అందజేసిన వారిలో జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీ బైపల్లి ఈశ్వరరావు, హరిబెహరా, డొక్కరి ఈశ్వరరావు, సత్యసాయి రెసిడెన్షియల్ స్కూల్ డైరెక్టర్ కృష్ణమూర్తి, దివాకర్, రమణారావు ఉన్నారు.

డంపింగ్‌యార్డు కాదు కాలువే

కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారం

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక హుడ్డుబంగి కాలువ ద్వారా వచ్చే నీరు రెండు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఇంత ప్రాధాన్యత ఉన్న కాలువలో స్థానిక హోటళ్లు, కోళ్ల ఫారాలు, అరటిపళ్లు, కొబ్బరి, చేపల వ్యాపారాలకు సంబంధించిన వ్యర్థాలు యజమానులు పారవేస్తున్నారు. దీంతో పూడికలు పేరుకుపోవడంతో కాలువ డంపింగ్‌యార్డులా తయారైంది. సాగునీరు, వర్షపు నీరు కిందకు వెళ్లే పరిస్థితి లేకుండాపోయింది. ఈ కాలువ రెండు ఉప కాలువలుగా చీలి ఉంది. ఒకటి నివగాం రోడ్డులో, రెండోది కళాశాల రోడ్డు ఉంది. ఇరువ కాలువల్లో కూడా చెత్తా చెదారాలు పేరుకుపోవడంతో కాలువ రూపం కోల్పోయింది. మురుగునీటి కాలువలా తయారు కావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీని నుంచి భరించలేని దుర్వాసన వస్తుండడంతో ముక్కుమూసుకుని వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది. అసలే వర్షాకాలం కావడంతో అంటు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని భయాందోళన చెందుతున్నారు. వర్షాలు కురిస్తే మురుగునీరంతా రోడ్లపై వస్తుంది. ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గ స్పందించి పూడికతీత పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పారిశుధ్య కార్మికుల ఆందోళన

ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘ పరిధిలోని పారిశుధ్య కార్మికులు సోమవారం విధులకు హాజరు కాకుండా ఆందోళన చేపట్టారు. మోణింగి వారి వీధిలో ఉన్న మస్టర్ పాయింట్ వద్ద విధులకు హాజరైన 70 మంది పారిశుధ్య కార్మికులు అందరూ నిర్ణయం తీసుకున్నారు. గతంలో 9 మంది పారిశుధ్య కార్మికుల ఇపిఎఫ్ డబ్బులను రూ.5 లక్షలు అప్పటి కాంట్రాక్టర్ తారక్ కాజేశారని, ఇప్పటి వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, దానికి నిరసనగా ఆందోళన చేపట్టారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్ దీష్టికి తీసుకువెళ్లగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులతో ఎఇ అప్పలనాయుడుతో కలిసి కార్మికులతో చర్చించారు.

ఈ సందర్భంగా పారిశుధ్య కార్మిక నాయకుడు తాడి సంతోష్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల ఇపిఎఫ్ డబ్బులను చెల్లించకుండా కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బులు ఎలా చెల్లించారని ప్రశ్నించారు. తొమ్మిది మంది పారిశుధ్య కార్మికుల ఇపిఎఫ్ సొమ్ము రూ.5 లక్షలు ఉంటుందని వాపోయారు. పారిశుధ్య కార్మికులకు ఇవ్వాల్సిన దుస్తులు, సబ్బులు, నూనె, చెప్పులు తదితర సామగ్రిని ఇప్పటికీ పంపిణీ చేయలేదని అన్నారు. దీంతో కమిషనర్ స్పందించి ఈ నెల 20 నాటికి పంపిణీ చేస్తామని హామీని ఇచ్చారు. అలాగే పాత కాంట్రాక్టర్ తారక్‌కు లీగల్ నోటీసులు పంపించి నెల రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. దీంతో పారిశుధ్య కార్మికులు శాంతించి రెండో పూట విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మిక నాయకులు టి.సంతోష్ కుమార్, జె.వాసు, ఎన్.రాజేష్, జె.శ్రీనివాస్, కె.ఈశ్వరరావు, కె.ధనలక్ష్మి, రమా, నీలమ్మ పాల్గొన్నారు.

'ఐతమ్' విద్యార్థుల ఆలోచనకు

ఎంఎస్ఎంఇ ఆమోదం

ఎంఎస్ఎంఇ పత్రాన్ని అందజేస్తున్న నాగేశ్వరరావు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఆరుగాలం కష్టించి పనిచేసే అన్నదాతల వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం, శ్రమ, సమయం ఆదాచేసేందుకు తమవంతుగా సాంకేతిక సహాయం అందించేందుకు టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఇసిఇ విద్యార్థులు దృఢసంకల్పం చేశారు. రైతులు ఏటా పండిస్తున్న పైరు పంటల మధ్యలో ఉన్న కలుపు మొక్కలను సోలార్ సహాయంతో ఆటోమేటి తొలగించేందుకు ఒక చిన్నయంత్రాన్ని రూపొందించాలని ఐతమ్ ఇసిఇ విభాగంలో తృతీయ ఏడాది చదువుతున్న ఎస్.రాంభరద్వాజ్, కె.సాయి లిఖిత నాయుడు, బి.మురళీకృష్ణ, జి.రోహిత్కుమార్ల మదిలో ఒక ఆలోచన మెరిసింది. వీరి ఆలోచనకు ఐతమ్ ప్రొఫెసర్లు డాక్టర్ జి.సతీష్ కుమార్ ఇసిఇ, జి.అశోక్ ఇఇఇ, డాక్టర్ డి.విష్ణుమూర్తిలు ఒక రూపం కల్పించారు. ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సూచన మేరకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) సంస్థకు ఐతమ్ ఐడియా ఇంకుబేషన్ సెంటర్, ఎంఎస్ఎంఒ సెల్ ద్వారా పంపారు. 2022-23 ఏడాదికి జాతీయ స్థాయిలో పలు విద్యా సంస్థల నుంచి వేల సంఖ్యలో పలు ఆలోచనలు ఎంఎస్ఎంఇకి చేరగా వాటిలో 276 ఉత్తమ ఆలోచనలను ఎంపిక చేయగా, అందులో ఐతమ్ విద్యార్థుల ఐడియాకు ఎంఎస్ఎంఇ ఆమోదం తెలిపారు. సోలార్ సహాయంతో యంత్రాన్ని రూపొందించేందుకు రూ.12 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్టు కళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకనలో తెలిపారు. సమాజంలోని సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు చూపడమే ఇంజినీరింగ్ విద్యార్థుల ఏకైక లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.

అభ్యుదయ మార్గాన్ని నిర్దేశించేది గురువు

కవిటి : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే శక్తి ఒక్క గురువులకు మాత్రమే ఉందని జిల్లా ఉద్యానవనశాఖ సహాయ సంచాలకులు రత్నాల వెంకట వరప్రసాద్ అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన సోమవారం గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువుకు ప్రత్యేక స్థానం ఉందని, ఉన్నతమైన గురువు విద్యాభ్యాసం ద్వారా అభ్యుదయ మార్గాన్ని నిర్దేశిస్తారని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు ఇందిరాప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు కూన వెంకట రమణ మూర్తి, పి.జి.గుప్త పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కవిటి: గురు పూర్ణిమని పురస్కరించుకుని మండలంలోని నెలవంకలో సోమవారం ఉపాధ్యాయులకు సన్మానించారు. సర్పంచ్ ప్రతినిధి కుమార్ మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు పురుషోత్తమ శ్యామ్ సుందర్ సిద్ధాంతి, అనంతస్వామి సిద్ధాంతి, కృష్ణా రౌలో, కోటిపల్లి ఆదినారాయణకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ బిసాయి, ఎంపిటిసి ప్రతినిధి దుక్క చిన్నారెడ్డి, ఇందుశేఖర్ పాల్గొన్నారు.

స్థానిక కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. వ్యాస మహర్షి చిత్రపటం వద్ద ప్రిన్సిపాల్ బిందుమాధవి జ్యోతి వెలిగించి పూలమాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలుచోట్ల అన్నదానం

పలాస : కాశీబుగ్గ సాయిరాం మందిరం వద్ద గురుపౌర్ణమి సందర్భంగా ఐదు వేల మంది యాత్రికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రాహ్మణ తర్ల సాయి కాలనీ, లక్ష్మీపురం సాయిబాబా ఆలయాలు వద్ద కూడా అన్నదానం నిర్వహించారు.

టెక్కలి రూరల్ : మండలంలోని కొత్తూరులో షిర్డీ ఆలయం వద్ద గురుపౌర్ణమి సందర్భంగా ఆలయ ధర్మకర్త వాకాడ భుజంగరావు దంపతులు మూడు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

21వ వార్డులో శారదనగర్‌లో వివేకానంద రామకృష్ణ సేవా సంఘం ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పుతిక ధర్మారావు, సింహాద్రి మల్లేశ్వరరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని వంజంగిలో జెడ్‌పిటిసి బెండి గోవిందరావు అధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, ఒక్కో లబ్ధిదారునికి ఎంత మేరకు ఆర్థిక సహాయం అందిందో వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేమైనా ఉంటే తనకు నేరుగా చెప్పాలని కోరారు. రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేసే రైతన్నలకు చేదోడుగా నిలుస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా బడి రూపురేఖలు మారాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సచివాలయాల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, గురుగుబెల్లి చలపతిరావు, నీలారావు, పేడాడ వెంకటరమణ, మండల ఎఒ మెట్ట మోహనరావు పాల్గొన్నారు.

సొండిలను ఒబిసిలో చేర్చేందుకు తోడ్పాటు

శ్రీకాకుళం అర్బన్ : సొండిలను ఒబిసి జాబితాలో చేర్చేందుకు తోడ్పాటు అందించాలని సొండిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రత్నాల కాశీవిశ్వనాథ చౌదరి కోరారు. ఈ మేరకు నగరంలోని ప్రజాసదన్‌లో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ప్రతిపాదనలు చేసి పంపించిందని, కేంద్ర స్థాయిలో ఒబిసిల జాబితాలో చేర్చేందుకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. 2021లో ప్రధానమంత్రి ఓబిసి కోసం లేఖ రాశారని గుర్తు చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబాటుకు గురైన సొండిలను ఆదుకోవాలని కోరారు. ఆయనతో పాటు సంఘం ప్రతినిధులు బెహరా రాజారావు, రత్నాల శ్రీనివాసరావు, సేనాపతి శేషగిరి, రత్నాల జగన్మోహనరావు, సావుకారి దుర్గాప్రసాద్, వాసుదేవరావు, షర్మిల ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ఇచ్ఛాపురం : పట్టణంలోని ఫాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.ఎస్.వి.ఎస్.కుమార్ ఆధ్వర్యాన క్రైస్తవ దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా బస్టాండ్ నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకూ ర్యాలీగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ప్రతి విజయ్ కుమార్, జిల్లా, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ప్రతి అన్వేష్, 20వ వార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి, ఇచ్ఛాపురం, కవిటి మండల పాస్టర్స్ ఫెలో షిప్ అధ్యక్షులు డి.ఏలియా, సెక్రటరీ ఎ.సుందర్‌రాజు పాల్గొన్నారు. అనంతరం నెల రోజులకు సరిపడ రేషన్ సరుకుల కిట్లను అందజేశారు.

రేషన్ కిట్లను అందజేస్తున్న కుమార్

వైర్లు తొలగించరు... మరుగుదొడ్లు నిర్మించరు

ప్రజాశక్తి- కవిటి

మండలం నెలవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఆటంకంగా మారాయి. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణంపై ఉన్న హై టెన్షన్ విద్యుత్ వైర్లు తొలగించకపోవడంతో మరుగుదొడ్ల నిర్మాణం నిలిచిపోయింది. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.గంగయ్య వాపోతున్నారు. హై టెన్షన్ వైర్లు మరుగుదొడ్ల నిర్మాణంపై ఉండడంతో శ్లాబ్ వేయడానికి అవకాశం లేదని, ఒకవేళ శ్లాబ్ వేయడానికి ప్రయత్నిస్తే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మండల విద్యుత్ ఎఇకి ఫిర్యాదు చేస్తే వైర్లు మార్చడానికి రూ.3 లక్షల వరకు ఖర్చు అవుతుందని, దీన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన చెప్పారని హెచ్‌ఎం తెలిపారు. మరుగుదొడ్లు లేకపోవడంతో పాఠశాల విద్యార్థులు

మరుగుదొడ్ల నిర్మాణంపై ఉన్న హై టెన్షన్ విద్యుత్ వైర్లు

ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని, మరోవైపు తమ ఉన్నతాధికారులు వెంటనే మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశిస్తున్నారని హెచ్‌ఎం వాపోయారు. ఇప్పటికైనా నియోజకవర్గ నాయకులు, ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో ఉన్న హై టెన్షన్ వైర్లు తప్పిస్తే మరుగుదొడ్ల నిర్మాణానికి వీలవుతుందని, విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని వైర్లు మార్చేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

చిరుధాన్యాలతో పలు వ్యాధులకు చెక్

ప్రజాశక్తి- జలుమూరు

మనం రోజూ తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చడం వల్ల బిపి, షుగర్ వంటి పలు వ్యాధులకు చెక్ పెట్టవచ్చునని ప్రకృతి వ్యవసాయ విభాగం (ఎపిసిఎన్ఎఫ్) జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రేవతి అన్నారు. మండలంలోని జోనంకి రైతు భరోసా కేంద్రం పరిధి గంగాధరపేటలో ఓ రైతు చేపట్టిన చిరుధాన్యాల వ్యవసాయ క్షేత్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరుధాన్యాలు తినడం వల్ల పలు వ్యాధులు దూరం అవుతాయని, చిరుధాన్యాల సాగుపై రైతులు ఆసక్తి చూపాలని సూచించారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని అన్నారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల ప్రతి రైతూ చిరుధాన్యాలను పండించాలని పిలుపునిచ్చారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు.

పంటను పరిశీలిస్తున్న డిపిఎం రేవతి

మండలంలోని ప్రతి ఆర్‌బికె పరిధిలో రైతుల చిరుధాన్యాలు పండించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సురేష్, హెచ్‌ఆర్ ఎంఎఫ్ఎ కె.శ్రీనివాసరావు, మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ శోభన్, గ్రామ వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, ఇసిఆర్‌పి పి.సంజీవ్, మోడల్ మేకర్ డి.జ్యోతమ్మ పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గ రోటరీ నగర్ సమీపం పురుషోత్తపురం రెవెన్యూ పరిధి సూదికొండ 51/1లో ప్రభుత్వ స్థలం ఆక్రమించినట్లు గుర్తించామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ తెలిపారు. తహశీల్దార్ ఎల్.మధుసూదనరావు ఆదేశాల మేరకు సోమవారం ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడాన్ని గుర్తించామన్నారు. ప్రభుత్వ స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టినా, ఆక్రమించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు విఆర్‌ఒ షేక్ జబ్బార్ ఉన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

టెక్కలి రూరల్ : యువత దేశభక్తిని పెంపొందించుకుని మహాత్మాగాంధీ జీవిత చరిత్ర చదివి అవగాహన పెంచుకోవాలని ఐతమ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. ఐతమ్ కళాశాల అధ్యాపకులు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సోమవారం గాంధీ జీవి చరిత్ర, దేశభక్తిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరునికీ నిర్దేశించిన ప్రాథమిక విధులు గురించి తెలియజేశామని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.గోవిందమ్మ అధ్యక్షతన 30 మంది డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఐతమ్ ఐక్యూఎసి డీన్ డాక్టర్ సిహెచ్.రమేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.భాస్కరబాబులు పరస్పరం చర్చించుకున్నారని అన్నారు. ఈ సదస్సులో 150 మంది విద్యార్థులు పాల్గొరని తెలిపారు.

విత్తనశుద్ధితో విత్తనాలకు రక్షణ

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

ఎచ్చెర్లలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మహిళా సంఘ సభ్యులతో వరి విత్తనాలను సామూహికంగా బీజామృతంలో విత్తన శుద్ధి సోమవారం చేయించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్‌ఛార్జి సువ్వారి సన్యాసిరావు మాట్లాడుతూ గ్రామంలో రైతులతో ప్రకృతి వ్యవసాయ సాగును చేసేలా చేస్తున్నామని అన్నారు. విత్తనాలను విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల భూమి నుంచి ఎటువంటి తెగుళ్ల, చీడపీడలు సోకకుండా విత్తనాలకు రక్షణ ఉండి మంచి ఆరోగ్యకరమైన పైరు పెరుగుతుందని తెలిపారు. అందువల్ల రైతులందూ ప్రకృతి సేద్యంలో పంటలను సాగు చేసే ముందు విత్తన శుద్ధి అనేది తప్పనిసరిగా చేసుకోవాలని చెప్పారు. గ్రామంలో రైతులందరూ ఎరువులు, పురుగుమందులు

విత్తన శుద్ధి చేస్తున్న రైతులు

ఉపయోగించకుండా కేవలం ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తే పంటలకు అవసరమైన పెట్టుబడులు తగ్గి మెరుగైన ఫలితాలు పొందవచ్చునని వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీదేవి, తులసి, మీన పాల్గొన్నారు.

సురక్ష సర్వేలో బెంతు ఒరియాలకు అన్యాయం

వినతిపత్రం అందజేస్తున్న సుమన్ బిసాయి, కాళీ సాహు

కవిటి: జగనన్న సురక్ష సర్వేలో తమకు అన్యాయం జరిగిందని, తమకు విషయం చెప్పకుండానే తమ వాలంటీర్లు తమ వేలిముద్రలు తీసుకుని తపవిడు సర్వే చేశారని మండలంలోని బొరివంకకు చెందిన బెంతు ఒరియాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో తహశీల్దార్ పి.శేఖర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బెంతు ఒరియా ప్రతినిధులు సుమన్ బిసాయి, బృందావన్ బిసాయి, కాళీ సాహు మాట్లాడుతూ జగనన్న సురక్ష సర్వేలో భాగంగా తమ గ్రామంలో కొందరు వాలంటీర్లు తప్పుడు సర్వే చేశారని అన్నారు. సర్వేలో భాగంగా 11వ కోలంలో తమకు ఏ సమస్యలు లేనట్టు ప్రభుత్వానికి నివేదించారని వాపోయారు. వాస్తవానికి ఏళ్ల తరబడి తమ జాతి మనగడ కోసం, తమ భవిష్యత్ తరాల కోసం తాము పోరాడుతున్నా ఇంతవరకు తమకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కావడం లేదని వీరు వాపోయారు. ఇప్పడైనా తమ సమస్యను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామంటే ఆ అవకాశమూ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ గ్రామంలో రీ సర్వే చేయాలని కోరారు. కార్యక్రమంలో బెంతు ఒరియా యువకులు పాల్గొన్నారు.

6న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ ఈ నెల 6న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అఖిల భారత యువజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు తెలిపరాఉ. నగరంలోని క్రాంతి భవన్‌లో ధర్నా పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌బికె కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. గ్రూప్ 1, 2, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ రిలీఫ్ పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు. ఉద్యోగాలు ఇవ్వలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికీ నెలకు రూ.పది వేలు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు రాము, కర్ణ, వీరుడు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యా వ్యవస్థను పరిరక్షించాలి

ప్రజాశక్తి- కవిటి

రాష్ట్రం విద్యా వ్యవస్థలో పలు సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎపిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బల్లెడ లక్ష్మణమూర్తి డిమాండ్ చేశారు. కవిటి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎపిటిఎఫ్ 1938 మండల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమపై జిపిఎస్ విధానం బలవంతంగా రుద్దడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అటువంటి ఆలోచన విరమించుకుని ఒపిఎస్ అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎపిటిఎఫ్ మండల కార్యదర్శి శమళ్ల రాజబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎపిటిఎఫ్ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి రంగారావు, మండల అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి, బిశాయి, కార్యదర్శి గుడియ వంశీ, జిల్లా కార్యదర్శి బల్ల ధర్మారావు, ఆడిట్ కమిటీ రాష్ట్ర సభ్యుడు మొద్రి గోపి పాల్గొన్నారు.

పెద్దపాడులో కమిషనర్ పర్యటన

శ్రీకాకుళం అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలోని పెదపాడులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వైసిపి నాయకులు ధర్మాన రాంమనోహర్ నాయుడు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కమిషనర్ సోమవారం పెద్దపాడులో పర్యటించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ లేకుండా ఉండేవిధంగా కాలువలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే కాలనీ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

కాలువలను పరిశీలిస్తున్న ఎంపిడిఒ హరిహరరావు

కాలువల పరిశీలన

పొందూరు : మండలంలోని తాడివలస పంచాయతీ సెక్రెటరీ లండ నాగరాజుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశామని ఎంపిడిఒ సీపాన హరిహరరావు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో మహిళలే కాలువలో మురుగును తొలగించారు. దీంతో గ్రామానికి చేరుకుని కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాడివలస ఇక్కడ సెక్రటరీగా పనిచేసిన వెంకటరావు సెలవుపై వెళ్లినట్లు తెలిపారు. పెనుబర్తి పంచాయతీ కార్యదర్శికి అదనపు బాధ్యతలు అప్పగించామని తెలిపారు.

పాస్టర్‌కు ఆర్థికసాయం

మెళియాపుట్టి : మండలంలో బందపల్లిలో కొన్నాళ్లుగా పాస్టర్‌గా పనిచేసిన సవర సుక్కు భార్య వరాలమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా పాస్టర్ల సంఘం సోమవారం గ్రామానికి వెళ్లే మృతిడి కుటుంబాన్ని పరామర్శించారు. సుక్కు పేద కుటుంబం కావడంతో సంఘం తరపున రూ.పది వేలు ఆర్థికసాయం అందజేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు పి.కృపానందం తెలిపారు. ఈయనతో పాటు కె.వి.సల్మాన్, ఎం.వి.జాషఫ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఫీజుల దోపిడీని అరికట్టాలని వినతి

టెక్కలి : టెక్కలి పట్టణంలోని పలు ప్రయివేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని నిరుద్యోగ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తలసముద్రం సూర్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా ఆర్ఐఒ దుర్గారావును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రయివేటు పాఠశాలలు, స్కూళ్ల, కళాశాలలు వసూళ్ల చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా పుస్తకాలు, యూనిఫారాలతో పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. ఆయనను కలిసిన వారిలో ఎస్.దేవరాజ్ ఉన్నారు.

చేతి సంచుల వాడకం ముద్దు

శ్రీకాకుళం అర్బన్ : పర్యావరణానికి ముప్పుగా పరిణ మించిన ప్లాస్టిక్ వాడకాన్ని ఎవరికి వారు విడనాడాలని, అందులో భాగంగా ప్రతిఒక్కరూ గుడ్డ సంచులనే వాడాలని లయన్స్‌క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్స్ ఫ్రీ డే సందర్భంగా నగరంలోని పెద్దమార్కెట్, పాత బస్టాండ్ ప్రాంతతాల్లో క్లబ్ ఆధ్వర్యాన చేతి సంచులు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని, ప్రకృతి బాగుంటేనే మనందరం బాగుంటామని వివరించారు. కార్యక్రమంలో నటుకుల మోహన్, డాక్టర్ బాడాన దేభూషణరావు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ విష్ణుమూర్తి, సెక్రెటరీ రాంగోపాల్, కోశాధికారి శిల్లా మణి, సీపాన రమేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యమే మనిషికి సంపద

శ్రీకాకుళం అర్బన్ : ఆరోగ్యమే మనిషికి సంపద అని వాకర్స్ ఇంటర్నేషనల్ 102 జిల్లా గవర్నర్ కర్రోతు సత్యం అన్నారు. మారుతీ వాకర్స్ క్లబ్, కొంక్యాన గోవిందరాజులు ఛారిటబుల్ ట్రస్టు, పిఎంకె యోగా క్లబ్ ఆధ్వర్యాన నిర్వహించిన వేసవి యోగా శిక్షణ సోమవారంతో ముగిసింది. ఈ మేరకు ధ్రువపత్రాలు, మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ధ్యానం మూలంగా మనిషి ఆరోగ్యవంతుడిగా ఉండవచ్చునని అన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ 102 డిప్యూటీ గవర్నర్, మారుతీవాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన మురళీధర్, వాకర్స్ క్యాబినెట్ సెక్రటరీ సంజీవరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, వాకర్స్ క్లబ్ కార్యదర్శి పొట్నూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ ప్రారంభం

టెక్కలి : ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలిలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి స్థానిక ఇందిగా గాంధీ కూడలి వద్ద అన్న క్యాంటీన్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవాని ఆకలి తీర్చడమే టిడిపి లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మట్ట సుందరమ్మ, మాజీ సర్పంచ్ బెహరా కృష్ణవేణి, కార్యదర్శి మామిడి రాము, పోలాకి షణ్ముఖరావు, ఎస్‌సి సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు మట్ట పురుషోత్తం, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రెయ్యి ప్రీతీష్ చంద్, దల్లి ప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్, మల్లిపెద్ది మధు, బెహరా కాళి పాల్గొన్నారు.

మెనూ పాటించాల్సిందే

పొందూరు: మండలంలో ఎండిఎం కార్మికులు ప్రభుత్వం సూచించిన విధంగా పాఠశాలల్లో అమలవుతున్న మెనూ విధిగా పాటించాల్సిందేనని ఎంఇఒ-1,2 పి.వి.రామరాజు, పట్నాన రాజారావులు ఆదేశించారు. మండలంలోని లైదాం యుపి పాఠశాలలో ఎండిఎం పనితీరును సోమవారం పరిశీలించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు నుంచి గాని ఫిర్యాదులొస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పాఠశాల హెచ్‌ఎం, బాధ్యులైన ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. వీరితో పాటు పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వాహనదారులకు అవగాహన

కొత్తూరు : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిఐ ఆర్.వేణుగోపాలరావు అన్నారు. స్థానిక నాలుగు రోడ్లు, అంబేద్కర్ కూడళ్ల వద్ద విజయ దుర్గ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షతన బైక్ మెకానిక్‌ల ప్రపంచ దినోత్సవం సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు వినియోగించాలన్నారు. అలాగే వాహనాలకు సంబంధించి అన్ని ధ్రువపత్రాలనూ తప్పసరిగా ఉంచుకోవాలన్నారు. చోరీ చేసిన వాహనాలను విక్రయిస్తుంటారని, దానిని కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం సిఐ, యూనియన్ కార్యదర్శి బి.వెంకటరమణలకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్

అవగాహన కల్పిస్తున్న సిఐ వేణుగోపాలరావు

గౌరవ అధ్యక్షులు పైల భాస్కరరావు, అధ్యక్షులు పి.చంద్ర, సహ అధ్యక్షులు పొగిరి లక్ష్మణరావు, కోశాధికారి చోడవరపు భాస్కరరావు, సలహాదారులు కె.వెంకటరమణ, వి.రమేష్ పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి వందన వికాస కేంద్రాలు

డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్

మెళియాపుట్టి : గిరిజనుల అభివృద్ధికి ప్రధానమంత్రి వందన వికాస కేంద్రాలు ఏర్పాటు అందిస్తాయని డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయాన్ని వందన వికాస కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. వాటి పనివిధానాన్ని చూసి పూర్తి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అగర్బత్తి తయారీ విధానాన్ని పరిశీలించి వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి శాఖ

సిబ్బందితో మాట్లాడుతున్న విద్యాసాగర్

పరమైన విషయాలను చర్చించారు. జిల్లాలో మండలాన్ని ఉన్నతమైన స్థానంలో ఉంచాలని, గిరిజనుల అభివృద్ధికి మరింత తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఆయనతో పాటు ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఎపిఎం లలిత, ఎపిఒ టి.రవి ఉన్నారు.

గిరిజన రైతులకు శిక్షణ


శిక్షణను ఇస్తున్న శాస్త్రవేత్త సునీత

ఆమదాలవలస : పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి.సునీత అధ్యక్షతన పైనాపిల్ విలువ ఆధారిత ఉత్పత్తులపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి రోజు సోమవారం పైనాపిల్ క్యాండిల్ తయారీపై శిక్షణను ఇచ్చారు. పైనాపిల్ ఉత్పత్తులైన జామ్, స్క్వాష్, క్యాండీపై తర్ఫీదును పొంది ఉపాధి అవకాశాలను పొందుతూ ఆర్థికంగా మెరుగుపడవచ్చునని గిరిజన యువతకు సూచించారు. పైనాపిల్ సీజన్‌లో సంవత్సరం పొడుగునా ఉత్పత్తులను నిల్వ ఉంచుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు అసోసియేషన్ ఎపిఒ ఎస్.ఆనంద్, బి.జగ్గయ్య, వసంత్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు తనిఖీ

ఇచ్ఛాపురం : ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ బస్సులను నడపాలని రవాణాశాఖ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి సూచించారు. పట్టణంలోని ప్రయివేటు స్కూళ్ల బస్సులను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదని అన్నారు. రెగ్యులర్ డ్రైవర్‌తో స్కూల్ బస్సులను నడపాలని సూచించారు. రికార్డులన్నీ సక్రమంతి ఉండాలన్నారు. స్కూల్ బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వాలంటీర్ల భర్తీకి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి- పలాస

పలాస మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగేంద్రకుమార్ సోమవారం వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మున్సిపాలిటీలో చినబడాం-2 బిసిఎ కేటగిరి, సూదికొండ 1, గాంధీనగర్ 1 బిసి-డి కేటగిరి, పురుషోత్తపురం 1లో 1 బిసి-ఎ కేటగిరి, బత్తుల వీధి-3 బిసి ఎ 2, బిసి డి-1 చొప్పున, పురుషోత్తపురం-2లో 1 బిసి-ఇ కేటగిరిలో 9 వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. 22 మంది దరఖాస్తులు చేసుకోగా, 13 మంది ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇఇ అవినాష్, అప్పలస్వామి పాల్గొన్నారు.